క్లుప్తంగా

అప్పన్న సన్నిధిలో ఐపీఎస్ అధికారి



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న ఐపీఎస్ అధికారి అనిత రాజేంద్ర

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని గురువారం తెలంగాణ రాష్ట్ర సర్వీసు కమిషన్ మెంబర్ అనిత రాజేంద్ర(ఐపీఎస్) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అంత రాలయంలో వారి పేరిట అర్చకులు స్వామికి అష్టోత్తర పూజ నిర్వహించారు. ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదం,శేష వస్త్రాన్ని ఏఈవో భ్రమరాంబ అందజేశారు.

గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు సిద్ధం



పోటీ పరీక్షల మెటీరియల్‌తో పాఠకులు

పెందుర్తి: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారి కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులతో స్థానిక శాఖా గ్రంథాలయానికి 34 పోటీ పరీ క్షల పుస్తకాలు సమకూర్చారు. ఆయా పుస్తకా లను గ్రంథాలయాధికారి బి.సూర్యకళ పాఠకు లకు గురువారం నుంచి అందుబాటులో ఉం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థమెటిక్, రీజనింగ్, డీఎస్సీ, టెట్, ఇండియన్ జాగ్రఫీ, ఎస్‌ఎస్సీ, బ్యాంక్ సెక్టార్, ఆర్‌ఆర్‌బీ, గ్రూప్ వన్, గ్రూప్ టూ పరీక్షల మెటీరియల్ సిద్ధంగా ఉందన్నారు. పాఠకులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.

కొనసాగుతున్న ఆలయ వార్షికోత్సవాలు

సింహాచలం: జీవీఎంసీ 98వ వార్డు సింహపురి కాలనీలో నిర్మిస్తున్న సీతారామాలయ 21 వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం శ్రీమద్రామాయణ సామూహిక పారాయణ నిర్వహించారు. సాయంత్రం సింహపురికాలనీ నిర్వాసితురాలు రాజ్యలక్ష్మి బృందంచే కోలాట ప్రదర్శన అద్భుతంగా సాగింది. భక్తులు సీతారా ములను దర్శించుకుని పూజలు చేశారు. శుక్ర వారం ఉదయం 9.30గంటలు నుంచి అమ్మవా రికి సామూహిక కుంకుమార్చన, సాయంత్రం ఎస్.నాగలక్ష్మి సంగీత భారతి బృందంచే నృ గేత కచేరీ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

ఎమ్మార్సీ రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం

సబ్బవరం: మండల విద్యావనరుల కేంద్రంలో 26 సంవత్సరాలుగా మెసెంజర్‌గా పనిచేస్తూ గురువారం ఉద్యోగ విరమణ చేసిన కె. మత్యాలనాయుడు సేవలు అభినందనీ యమని ఎంఈవో ఎస్. లక్ష్మణరావు అన్నారు. స్థానిక ఎమ్మార్సీలో ముత్యాలనాయుడును ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ ప్రతిని ధులు ఎల్. హేమంత్ సుదీప్,ఎన్. అప్పల నాయుడు,పి. తమ్మారావు, ఎమ్మార్సీ సిబ్బంది ఎం. మహేష్ కుమార్,ఆర్. రమణ,ఎస్.కళావ తి,కె. నాగమణి,జి. దీపిక,ఎల్. లావణ్య,బి. భూలక్ష్మి పాల్గొన్నారు.

ఏఆర్ ఎస్‌పికు ఘన సత్కారం



సూర్యనారాయణను సత్కరిస్తున్న బెటాలియన్ కమాండెంట్ గౌతమి సాలి

పీఎం పాలెం : పదవీ విరమణ అనంతరం ప్రణాళికాబద్ధమైన జీవన విధానం అలవరచు కుంటే సంతోషంగా జీవించవచ్చని బక్కన్న పాలెం ఏపీఎస్పీ 16వ బెటాలియన్ కమాండెం ట్ గౌతమి సాలి అన్నారు. బెటాలియన్‌లో ఏఆర్ ఎస్ఐగా పనిచేస్తున్న బి.సూర్యనారా యణ ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం సాయంత్రం ఘనంగా వీడ్కోలు పలికి, సన్మానించారు. ఈ సందర్భం గా కమాండెంట్ మాట్లాడుతూ విశ్రాంత జీవితం ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో గడ పాలని వచ్చిన మంచి అవకాశంగా భావిం చాలన్నారు.

అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం 7 నుంచి స్వర్ణపుష్పార్చన వైభవంగా నిర్వహించారు. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరా జస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్టింపజేశారు. 108 స్వర్ణసంపెంగలతో స్వామికి అష్టోత్తర శతనా మావళి పూజ చేశారు. ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. ప్రధానార్చకుడు గోడవర్తి శ్రీనివాసాచార్యులు, దక్ష వర్తి తదితరులు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.

- శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం 9.30 గంటల నుంచి నిత్యకల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి,శ్రీదేవి,భూదేవిలను కల్యాణ మండపంలోని వేదికపై అధిష్టింపజేశారు. విష్వక్సే నపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధా రణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధా రణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహిం చారు. ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అర్చకులు అందజేశారు.



స్వర్ణపుష్పాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు, భక్తులు



తలంబ్రాలు ఘట్టాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

యజ్ఞ రసవర్గాల అందజేత

సింహాచలం: ఈ నెల 26 నుంచి ఏప్రిల్ 1వరకు సిం హగిరిపై సుదర్శన నారసింహ మహాయజ్ఞం నిర్వ హణ నిమిత్తం గురువారం నగరానికి చెందిన బోకం శ్రీనివాస్, కె.సాయికుమార్ రసవర్గాలు విత రణగా అందజేశారు. సంబంధిత రసవర్గాలను దేవ స్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తికి అందజేశారు. యాగం జరిగే రోజుల్లో భోజనాలు, పూర్ణాహుతి ద్రవ్యాలు అందిస్తున్నట్టు దాత బోకం శ్రీనివాస్ ప్రకటించారు. యాగం నిమిత్తం అవసరమయ్యే నెయ్యి వితరణగా అందిస్తానని కె.సాయికుమార్ చెప్పారు. కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చ కుడు గోడవర్తి శ్రీనివాసాచార్యులు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినేష్‌రాజ్, దేవస్థానం ఉద్యోగి లంక సూరిబాబు పాల్గొన్నారు.



రసవర్గాలను అందజేస్తున్న దాతలు బోకం శ్రీనివాస్, సాయికుమార్

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

డీఈవో చంద్రకళ

సింహాచలం: పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో చంద్రకళ విద్యార్థులకు సూచించారు. అడవివరం జిల్లా పరిషత్ హైస్కూ ల్‌ను గురువారం ఆమె స్టడీ అవర్స్‌లో సందర్శిం చారు. పదోతరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థి దశలో పదోతరగతి ఎంతో కీలక మైందన్నారు. పరీక్షలంటే భయపడవద్దని, అవగా హనతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. జీవితానికి టర్నింగ్ పాయింట్ పదోతరగతి అని.. ప్రణాళికబద్ధంగా ప్రతి విద్యార్థి ముందుకు వెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని కోరారు. మరో 18 రోజులు మాత్రమే పరీక్షలకు సమయం ఉందన్నారు. అనం తరం సబ్జెక్టుల వారీగా విద్యార్థుల అభ్యాసన సామ ర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు ఐమంది పైడిరాజు పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలిస్తున్న డీఈవో చంద్రకళ

పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

పరవాడ: పరిశ్రమల్లో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివ శంకర్‌రెడ్డి సూచించారు. జేఎన్ ఫార్మాసిటీలో 53వ జాతీయ భద్రత వారోత్సవాలను పురస్కరించు కొని గురువారం నిర్వహించిన ప్రజాశక్తి సమావేశా నికి శివశంకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రత పరిచయ కరదీపిక పుస్తకాన్ని జేఏసీ శివశంకర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రత పరిచయ కర దీపిక పుస్తకాలను ఫార్మా పరిశ్రమ ఉద్యోగులకు అందిం చడం జరుగుతుందని చెప్పారు. వీటిని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో డీఆఫ్ వి.సురేష్, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ పి.చిన్నారావు, ఆర్.వి.రమణ, జాతీయ భద్రత మండలి ఏపీ చాంబర్ వైస్ ప్రెసిడెంట్(లారస్ ల్యాబ్స్) ఎస్.ఎస్.రావు, పరవాడ సీఐ ఎస్.బాల సూర్యారావు, ఎంఎస్ఎన్‌ఆర్‌ఎం అధ్యక్షుడు జెట్టి సుబ్బారావు, ఎస్‌ఈజెడ్ భద్రత విభాగం అధి కారులు పాల్గొన్నారు.



భద్రత పరిచయ కరదీపికను ఆవిష్కరిస్తున్న జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివశంకర్‌రెడ్డి

కనకమహాలక్ష్మికి సహస్ర తులసీదళార్చన

డాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమహా లక్ష్మి దేవస్థానంలో గురువారం సహస్ర తులసీదళా ర్చన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో, అమ్మవారి త్రికాల పంచామృతాభిషేక సేవలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. సహస్ర తులసీదళార్చనలో పాల్గొనదలచే భక్తులు రూ.1,500, త్రికాల పంచా మృతాభిషేక సేవలో పాల్గొనే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చని ఆలయ ఈవో ఓ. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రత్యక్ష పూజను పరోక్ష పద్ధతిలో చేసుకునే భక్తులు యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్ఎ స్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081లో చెల్లించవచ్చు. కార్యక్రమంలో ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



తులసీదళార్చనలో పెరుల తల్లి

దిశ దివ్యాంగ్ సురక్షను సద్వినియోగం చేసుకోండి

ఏయూ క్యాంపస్: దిశ దివ్యాంగ్ సురక్షను సద్వి నియోగం చేసుకోవాలని డీఐజీ విశాల్ గున్ని అన్నారు. విశాఖ రేంజ్ డీఐజీగా వచ్చిన ఆయనను ఏయూ పరిశోధకుడు డాక్టర్ ఎం.సురే ష్‌మినన్, రాజేష్, విజయకుమార్‌లు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశాల్ గున్ని మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు పని చేస్తు న్నామన్నారు. ఆపదలో ఉన్న దివ్యాంగులు 7337434422 నంబరుకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని సూచించారు.

బహిరంగ వేలం 7కు వాయిదా

తగరపువలస : జీవీఎంసీ భీమిలి జోన్ పరిధిలో గురువారం జరగాల్సిన బహిరంగ వేలానికి సం బంధించి ఎవరూ హాజరు కానందున ఈ నెల 7కు వాయిదా వేసినట్టు జెడ్సీ కనక మహాలక్ష్మి తెలిపారు. ఆ రోజున ఉదయం 11 గంటలకు నిర్వహించే బహిరంగ వేలంలో ఆసక్తి కలిగిన వారు ధరావత్తు సొమ్ము డ్రాఫ్ట్ లేదా చెక్కు రూపంలో చెల్లించి పాల్గొనాలని కోరారు. ఈ వేలంలో 2024 ఏప్రిల్ ఒకటి నుంచి 2025 మార్చి 31 వరకు 6వ వార్డు పరిధిలోని రోడ్డు మార్జిన్, లాల్ బహదూర్ శాస్త్రి, కలిగొట్ల సూర్యనారాయణ నాయుడు మార్కెట్లు నుంచి రోజు వారీ ఆశీల్లు వసూలు చేసుకోవచ్చన్నారు.

విశాఖ పీఠాధిపతిగా రెవరెండ్ ఫాదర్ జయరావ్

- బిషప్ మల్లవరపు ప్రకాష్‌కు ఘన వీడ్కోలు

కంచరపాలెం: జ్ఞానాపురం సెయింట్ పీటర్స్ చర్చి మైదానంలో గురువారం విశాఖ ఆర్చ్ బిషప్ రెవ రెండ్ ఫాదర్ డాక్టర్ మల్లవరపు ప్రకాష్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన స్థానంలో నూతన అపోస్టోలిక్ పాలనాధికారి విశాఖ పీఠాధిపతిగా రెవరెండ్ ఫాదర్ డాక్టర్ పాలిమేర జయరావ్ బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా జ్ఞానాపురం విద్యార్థు లు మేళతాళాలతో అతి థులను వేదికపైకి ఊరే గించారు. అనంతరం డాక్టర్ మల్లవరపు ప్రకా ష్‌ కృతజ్ఞత పూజా బ లి, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిం చారు. నల్లొండ బిషప్ రెవరెండ్ ఫాదర్ కరణం ధమన్‌కుమార్, ఫాదర్లు మల్లెల జోజి, కొన్నాడ జాన్సెపాక్, బాలశౌరి, చిటికెల రాజకుమార్, ఆర్జీ ప్రకాష్, జోసెఫ్ ప్రభా కర్, సిస్టర్లు కాంప్లెక్స్, రోస్ జోస్ దివ్యబలి పూజలు చేశారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్సార్‌సీపీ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ డాక్టర్ మల్లవరపు ప్రకాష్‌కు వీడ్కోలు పలికి, నూతన బిషప్ జయరావ్‌కు స్వాగత పుష్పాలతో అభినందించారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు రాజేష్, ఏఐసీయూ అధ్యక్షుడు బూర రవీంద్ర శేషు బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



వేదికపై పాల్గొన్న ఫాదర్ మల్లవరపు ప్రకాష్, ఫాదర్ పాలిమేర జయరావ్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పెందుర్తి: మండలంలోని రాంపురం సబ్‌స్టేషన్ గొరపల్లి 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మర మ్మతులు, చెట్ల కొమ్మల నరికివేత పనుల నిమిత్తం పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాస రావు ఓ ప్రకటనలో తెలిపారు. రాంపురం, సాయిమ ఠం, హర్షవర్ధననగర్, గంగమ్మపేట, గొరపల్లి, గవ రపాలెం, వెల్ఫేర్ కాలేజీ, కోట్నీవానిపాలెం, గవ రపాలెం, సంతపాలెం, గొల్లలపాలెం ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

ఎల్బీ నగర్ ఫీడర్ పరిధిలో..

పురుషోత్తపురం, గోకులధాం కాలనీ, టీచర్స్‌కాల నీ, సేనాతివానిపాలెం ప్రాంతాల్లో ఉదయం 9 నుం చి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

సింహాచలం: 11 కేవీ సింహాచలం ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఈపీడీ సీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.శ్రీనివాసరావు తెలి పారు. దారపాలెం, పాత అడవివరం, చింతచెట్టు తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉక్కు ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలి



ఉక్కు దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: ఉక్కు ఉద్యమంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపునిచ్చారు. ఈ మేరకు కూర్మన్నపాలెం కూడలి వద్ద జరుగుతున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 1113వ రోజుకు చేరుకు న్నాయి. ఈ దీక్షలో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమ పోరాట నాయకులు మాట్లాడుతూ ప్రజాభాగస్వా మ్యంతోనే ఉక్కు పరిరక్షణ సాధ్యమవుతుం దన్నారు. ప్రాణత్యాగంతో ఏర్పాటైన ఉక్కు పరిశ్ర మను కాపాడుకోవడం కోసం ఎలాంటి పోరాటానికై నా కార్మికులు సిద్ధమన్నారు. ప్రధాని మోదీ అవలం భిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరును మరింత ఉధృతం చేస్తామని..ఉక్కును కాపాడుకుం టేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు తది తరులు పాల్గొన్నారు.

భారతీయ కళలతోనే సాంస్కృతిక వైభవం

సీతంపేట: నటరాజ నృత్య నికేతన్ నాట్యగురువు నటరాజ పరమేశ్వరన్ ఆధ్వర్యంలో గురువారం శం కరమఠం రోడ్డులోని పద్మశాలి భవనంలో నృత్య విద్యార్థులచే గజ్జెపూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముఖ్య అతిథి ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజ శేఖర్ మాట్లాడుతూ భారతీయ కళలతోనే సాంస్కృ తిక వైభవం ఉట్టిపడుతుందన్నారు. సాంస్కృతిక సంప్రదాయ కళగా విరాజిల్లుతున్న నృత్యాన్ని ఎవ రైతే గురుముఖంగా భక్తిశ్రద్ధలతో నేర్చుకుంటారో వారు అత్యున్నతమైన కళాకారులుగా రాణిస్తా రన్నారు. కార్యక్రమంలో సన్‌మూర్తి, వెంకటేష్, కె.సత్యనారాయణ, టి.వెంకటేశ్వరరావు, కె.వెంకటే శ్వర్లు, కళ్యాణి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ని ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఏయూ క్యాంపస్: అంతర్జా తీయ మహిళా దినోత్సవం లో భాగంగా ఆంధ్ర విశ్వవి ద్యాలయం దూరవిద్యా దేశముఖ్ మహిళా అధ్య యన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మూడు రోజుల కార్యక్రమాల వివ రాలతో కూడిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 4న ఫార్మసీ కళాశాల సమావేశ మందిరంలో ఉమెన్ ఇన్ ది యూని వర్సిటీ కార్యక్రమాన్ని, 6న ఏయూ వైఎస్ మూర్తి ఆడిటోరియంలో వర్క్‌షాప్ ని, 7న ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించను న్నారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేయ నున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, మహిళా అధ్య యన కేంద్రం సంచాలకురాలు ఆచార్య పల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.

జూలై 11 నుంచి సదస్సు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం జియో ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జూలై 11 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్న జియో స్పెషి యల్ టెక్నాలజీస్ ఆన్ రిజర్వాయర్స్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ చాలెంజెస్‌ సద స్సు పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య వజీర్ మహ్మద్, సదస్సు కన్వీనర్ ఆచార్య పెద్దాడ జగదీశ్వరరావు, సహ కన్వీ నర్ ఆచార్య పి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

సబ్బవరం: ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సబ్బవరం మండలంలో ఏర్పాట్లు పూర్తయ్యాయని సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ యూవీఎస్ వర్మ తెలిపారు. శుక్రవారం మార్చి 1 నుంచి 18వ తేదీ వరకు ఉదయం 9 గం టల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ జరు గుతాయన్నారు. కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ జనరల్ గ్రూపుల్లో చదువుతున్న విద్యార్థుల్లు 99 మంది, ఒకేషనల్ గ్రూపుల చదువు తున్న 244 మంది విద్యార్థులు పరీక్షలకు హాజ రుకానున్నట్టు తెలిపారు.వీరికోసం 16 గదులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల నిర్వహణపై నిఘా ఉంచేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామ న్నారు. విద్యార్థులకు అవసరమైన ఫ్యాన్లు,మరు గుదొడ్లు,మంచినీరు,అవసరమైన వైద్య సేవలు అం దుబాటులో ఉంచామన్నారు. కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ యూవీఎస్ వర్మ, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా జేవీఎస్ ప్రభును నియమించారని తెలిపారు.

- సబ్బవరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం సాధారణ గ్రూపుల నుంచి 301 మంది ,ద్వితీయ సంవత్సరం 299 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని చీఫ్ సూపరింటెండెంట్ సత్యా రావు తెలిపారు.వీరిలో 12 గదులు ఏర్పాటు చేశా మన్నారు. సబ్బవరం మండలంలోని ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలను సబ్బవరం సీఐ రమణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



సబ్బవరం గురుకుల పాఠశాలలో ఇంటర్ పరీక్షల ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ రమణ

పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

పరవాడ: ఈ నెల 3 నుంచి ప్రారంభం కానున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాడచీపురుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కనకఅప్పారావు కోరారు. 5 ఏళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో గురువారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సీ పరిధిలోని 7 గ్రామ సచివాలయాల్లో 1782 మంది పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయాలని నిర్ణ యించామన్నారు.

30 పోలియో బూత్‌లను ఏర్పాటు చేయను న్నట్టు తెలిపారు. ఆరోగ్య శాఖ, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయని చిన్నారులను గుర్తిం చి పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. ఇటుక బట్టీలు, పొలాలు, నివాస గృహాల్లో ఉంటున్న వారిని గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు వేయాలని వైద్యాధికారి కనకఅప్పారావు సూచిం చారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి వి.క్రాంతికుమార్, ఆరోగ్య విస్తరణాధికారి కె.కృష్ణ, జి. హెల్త్ సూపర్‌వైజర్ వి.సత్యనారాయణ, కె.భాగ్యలక్ష్మి, ఆలిల, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యుడు కనకప్పారావు

నేటి నుంచి రామాలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

పెందుర్తి: మండలంలోని కోట్నీవానిపాలెంలో నిర్మించిన సంపత్ వినాయక పూర్వక సుబ్రహ్మణ్యే శ్వర స్వామి సహిత కోదండ రామాలయ ప్రతి ష్ఠాపన ఉత్సవాలు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. తొలిరోజు శుక్రవారం గోధూళి వేళలో విష్వక్సేనపూజ, అఖం డ దీపారాధన, దీక్షాకంకణధారణ, యాగశాల ప్రవేశం జరుగుతాయి. రెండోరోజు శనివారం ఆలయ శిఖర యంత్రాలకు పూర్ణకలశాలతో జలాధి వాసం చేసి అనంతరం అగ్ని ప్రతిష్ఠ చేస్తారు. సాయంత్రం 4.15 గంటలకు విగ్రహాలకు క్షీరాధివా సం, ధాన్యాధివాసం, ఐష్టదిక్పాలి, పంచకళ్యాధి వాసం జరిపి మంగళ హారతులిస్తారు. ఆదివారం ఉదయం 9.49 గంటలకు విగ్రహ యంత్ర, శిఖర ప్రతిష్ఠ చేయనున్నారు. మధ్యాహ్నం రామాలయం ప్రాంగణంలో భారీ ఎత్తున అన్నసమారాధన ఏర్పాటు చేయనున్నారు. కోలాటాలు, గరిడీలు, మేళతాళాలు, తప్పెటగుళ్లు, మండుగుండు సామగ్రి నడుమ సీతారాముల పల్లకి ఊరేగింపు చేస్తామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు.



సిద్ధమైన కోట్నీవానిపాలెం రామాలయం

జనరిక్ మందుల షాపు ప్రారంభం

సబ్బవరం: జనరిక్ మందుల షాపుల ద్వారా రాయి తీపై మందులు లభిస్తాయని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తెలిపారు.సబ్బవరంలోని శ్రీదుర్గమాం బ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన జనరిక్ మందుల షాపును ఆయన గురువారం ప్రారంభించారు. కేం ద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ మందుల షాపులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 50 శాతం రాయితీపై అన్నిరకాల మందులు లభిస్తా యన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకు మారి, పీఏసీఎస్ అధ్యక్షుడు కాపుశెట్టి శేషుబాబు, మండల ప్రత్యేక అధికారి పీఏసీఎస్ కిరణ్ కుమారి, డీసీసీబీ సీఈవో డీవీఎస్ వర్మ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కోటాన రాము, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు పల్ల కృష్ణ,ఆప్కాబ్ ఏజీఎం రాజు,పెందుర్తి బ్రాంచి మేనేజర్ విద్యాసాగర్, గొంప రమణ తదితరులు పాల్గొన్నారు.



జనరిక్ మందుల షాపును ప్రారంభించి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తదితరులు

అన్ని వర్గాలకు చేయూత

పరవాడ: దేశంలో ప్రతి కుటుంబాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే ప్రధాని నరేంద్రమోదీ లక్ష్యమని బీజేపీ పెందుర్తి నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రామునాయుడు అన్నారు. ఆ పార్టీ చేపట్టిన ప్రజా పోరు యాత్ర గురువారం మండలంలోని రావాడ శివారు బొట్టవానిపాలెం చేరుకుంది. రామునాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు చేయూత నిస్తున్నాయన్నారు. కేం ద్రంలో మరో సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమన్నారు. దర్యాలయుడుపేట, పర వాడ, పోలీస్ స్టేషన్ ఏరియాల్లో ప్రజాపోరుయాత్ర సాగింది. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జేవీఎస్ రాజు, కార్యదర్శి ముత్యాల అప్పారావు, పి.బోనంగి సర్పంచ్ బండారు కల్యాన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రామునాయుడు